# రాష్ట్రానికే తలమానికం 'డోన్ ఐటిఐ హాస్టల్'

(మొదటి పేజీ తరువాయి) పాతభరోసాలను నిలబెట్టుకోని ప్రతిపక్షాలు నేడు కొత్త భరోసాలతో అమాయక ప్రజలకు వల చేస్తున్నాయని మంత్రి చురకలంటించారు. ఎపిఎస్ ఆర్టీసిలో రాయితీలు తీసివేయాలని మనసులో మాట పుస్తకంలో చంద్ర బాబు రాసారని ఇప్పుడేమో రాయితీలు అంటూ ఓట్లకోసం అబద్దాలు చెప్తున్నారని అన్నారు. సెంటు స్థరప్లాటు ఇస్తామంటూ డోన్ టిడిపి ఇన్‌చార్జి వీదుల్లో తిరుగుతూ ఇంటింటివద్ద హామీలు గుప్పిస్తున్నారని 16వేలమంది కార్డుదారులకు సెంటున్నర ఇవ్వ దానికి రూ.400కోట్లు కావాలని వీటిని ఎవరిస్తారో ప్రజలకు సమాదానం చెప్పాలన్నారు. రూ.351కోట్లతో వాటర్ గ్రిడ్ ద్వారా ఈనెల 29న బేతంచెర్లకు తాగునీరు అందించే బృహత్తర కార్యక్రమానికి అంకురార్పణ చేయబోతున్నట్లు ఇది చరిత్రలో నిల్చిపోయే సత్యమన్నాఉ. 11ఎకరాల విస్తీర్ణంలో కేంద్రీయ పాఠశాలను డోన్ పట్టణ పేరంటాలమ్మ వద్ద ఈ ఏడాదినుంచే ప్రారం భిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మల్లెంపల్లి రామచంద్రుడు, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, మహేశ్వ రరెడ్డి, ఆర్ట్ రమణ, జనార్దన్, రైల్వే నాగేంద్ర,





వార్డ్ ఇన్‌చార్జిలు ఇందిరానగర్ రంగస్వామి, శ్రీనివాసనగర్ డీలర్ క్రిష్ణ, వెంకటనాయు నిపల్లి రాజు, రామక్రిష్ణ, ఆర్టీసి రామక్రిష్ణ, కురుకుంద హరిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల దండయాత్ర..

(మొదటి పేజీ తరువాయి) సాయంత్రం 6 గంటలు అయితే ఇళ్ల తలుపులు మూసివేయాల్సిందే.. ఏ మాత్రం అజాగ్రత్త వహించినా దోమలు దండయాత్ర చేస్తున్నాయి.. దోమల నియంత్రణకు వినియోగించే కాయిల్స్, లిక్విడ్స్ ఏ మాత్రం ప్రభావం చూపలేక పోతున్నాయి.. బస్టాండ్లు, రైల్వే స్టేషన్‌లలో దోమల బెడద తీవ్రంగా ఉంది.. ప్లాట్‌ఫామ్‌లపై ప్రయాణికులు నిలబడలేని పరిస్థితి..ఇక శివారు ప్రాంతాల్లో చెప్పనలవికాని సమస్య.. దోమల దండయాత్రతో ప్రజలు విసిగివేసారి పోతున్నారు..

**విష జ్వరాలతో ఆస్పత్రుల పాలు :** - దోమకాటుతో డెంగీ, మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలుతున్నాయి.. ఇంటిల్లిపాది ఆసుపత్రిలకు క్యూ కట్టాల్సి వస్తోంది.. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆస్పత్రి ఖర్చులు తలకు మించిన భారంగా మారాయి..ఇక కర్నూలు నగరంలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి.. ఎక్కడ చూసిన దోమలే.. నలుగురు నిలుచోని మాట్లాడాలంటే ఒకటే దోమల బెడద.. ఒక్కచోట నిలువనియ్యడం లేదు.. దీంతో వామ్మో దోమలు అంటూ నగర ప్రజలు విస్తు పోతున్నారు.. ఇప్పటికైన నగర పాలక అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాని కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది..

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి) దేశభక్తి ఉట్టిపడేలా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఒను కలెక్టరు అదేశించారు. నవరత్నాల అభివృద్ధి కార క్రమాలు ప్రతిబింబించేలా వ్యవసాయం, డిఆర్‌డిఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా, వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమం తదితర అన్ని సంక్షేమశాఖలు అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటుచేసే శకటాల ప్రదర్శన ఆకర్శణీయంగా అందరిని ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అనంతరం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు పురస్కరించుకొని ప్లెక్సీ, బ్యానర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టరు, ఎస్పీ, జాయింట్ కలెక్టరు, రవాణా శాఖ అధికారి అవిష్కరించారు. ఈసమావేశంలో హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, ఆర్డీఓ శ్రీనివాసులు, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, డిఇఓ సుధాకర్‌రెడ్డి, రవాణాశాఖాధికారి శివారెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బాబు షూరిటీ - భవిశత్తుకు గ్యారెంటీ

(మొదటి పేజీ తరువాయి) టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్‌లు ఉచితంగా ఇస్తామన్నారు.మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం,18 ఏళ్ల దాటిన మహిళలకు నెలకు రూ.1500,నిరుద్యోగులకు నెలకు రూ.3000ప్రతి గ్రామనికి తాగునీటి సమస్య లేకుండా చూస్తామని టీడీపీ హామీ ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, ప్రధాన కార్యదిర్శ తిరుపతయ్యనాయుడు,టి.రమేష్‌నాయుడు,ఒంటెదుదిన్నె రమేష్‌ఆచారి,శివన్న,రాంపురం రఫీ,ఫకృద్దిన్,చిన్ననేలటూరు నాగన్న,కులుమాల రాముడు,బేతాళ బడేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు

## జగన్ పాలనలో సంక్షేమ రాష్ట్రం సంక్షోభ రాష్ట్రంగా మారింది - మాజీ ఎమ్మెల్యే బీసీ

(మొదటి పేజీ తరువాయి) అలాగే రూ.102లక్షల రైతు రుణమాఫీ చేశామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తేదేపా నాయకులు వెంకటాపురం అమర్‌నాథ్‌రెడ్డి,నాగేశ్వరరెడ్డి,చిన్నరెడ్డి,రామసుబ్బారెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి,చల్ల నారాయణ,కుమ్మరి రామకృష్ణ, గడ్డం సురేం ద్ర,పండ్లాపురం టీడీపీ నాయకులు శ్రీరాములు,రాంమోహన్,శంకర్‌రెడ్డి,జనసేన నాయకుడు భాస్కర్,దూదేకుల ఖాసీంలతోపాటు తదితర తేదేపా,జనసేన నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,మహిళలు,బీసీ కుటుంబ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## చాక్‌పీస్‌లతో రామమందిర నిర్మాణం

:-మంత్రాలయం సూక్ష్మ కళాకారిణి ప్రతిభ



**మంత్రాలయం,జనవరి 20,ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారిణి నళిని మానసాని చాక్‌పీస్‌లతో శ్రీరామ మందిరంమ నిర్మించి తన ప్రతిభను మరోసారి చాటుకొంది.నాలుగు చాక్‌పీస్‌లతో సుమారు 8 గంటల సమయంలో 4.5 విస్తీర్ణం,5 సెం.మీ పొడవుతో చిన్న రామమందిరం నిర్మించి తన భక్తిని చాటుకొంది.ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య నగరంలో ఈనెల 22వ తారీఖున శ్రీరాముని విగ్రహం ప్రతిష్టాపన సందర్భంగా ఈ చిన్న రామమందిరం నిర్మించినట్లు ఆమె తెలిపారు.

## అత్యాచారానికి పాల్పడిన నింధితుడికి వైసిపికి ఎలాంటి సంబంధం లేదు..

**దేవనకొండ,జనవరి 20,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పి కోటకొండ గ్రామానికి చెందిన బాలికపై అత్యాచారానికి పాల్పడిన అదే గ్రామానికి చెందిన బోయ మునిరంగడుకి వైసిపి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, జడ్పిటిసి కిట్టు,ఎంపిపి భర్త లుముంబాలు తీవ్రంగా ఖండించారు. శనివారం స్థానిక గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అత్యాచారానికి పాల్పడిన మునిరంగడు వైసిపి న్యాయవాది అని టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు,టిడిపి నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ఎన్నికల్లో బోయ మునిరంగడు టిడిపి ఏజెంట్‌గా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. అతను వైసిపి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని సభ్యత్వం కూడా లేదన్నారు. కావున టిడిపి నాయకులు నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు హనుమంతరెడ్డి,మీనుగ కృష్ణ,ముచ్చు రామచంద్ర, పెద్దలింగన్న,వెలమకూరు రామచంద్ర,వెంకటాపురం రామాంజనేయులు,తిరుమలేష్ నాయుడు,ఎల్‌కె శ్రీనివాసులు, కబీరు,కందనాతి రంగన్న,యూసుఫ్‌భాషా,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ఆవేదన ప్రభుత్వానికి పట్టదా

**చాగలమర్రి,జనవరి20,ప్రభాతవార్త:** గత 40 రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు వారి సమస్యలపై నిరాహార దీక్షలు చేస్తునా న్న ప్రభుత్వానికి పట్టదా అని అంగన్‌వాడీ యూనియన్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ చంద్రకళ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం చరవాణి ద్వారా ఆమె మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ నాయకులు వివిధ పార్టీల నాయకులు గత 40 రోజుల నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలకు మద్దతు ఇస్తూ దీక్షలు,సమ్మెలు చేస్తున్నప్పటికి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు.విజయవాడలోని ధర్నాచౌక్ వద్ద దీక్షాశిబిరంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న 12మంది అంగన్‌వాడీ నేతల ఆరోగ్య పరిస్థితి పై ఆందోళన చెందుతున్నమన్నారు.ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు మద్దతుగా పలువురు మద్దతు ఇస్తూ వివిధ రకాల రూపంలో ధర్నాలు,దీక్షలు చేస్తున్నమన్నారు.గత మూడు రోజులుగా విజయవాడలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందన్నారు.అంగన్‌వాడీలు చేస్తున్న నిరసనలు నీరుగార్చదానికి ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించి భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు.పలు చోట్ల షోకాజ్ నోటీసులకు భయపడి గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు.మరికొంత మంది అనారోగ్య పరిస్థితుల్లో ఆసుపత్రుల్లో ఉన్నారన్నారు. ఇన్ని రోజులుగా మహిళలు రోడ్డెక్కి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నప్పటికి కొంచెం కూడా కనికరం చూపకపోవడం దారుణమని ఆమరణ నిరాహార దీక్షలో ఉన్న మహిళా నేతలకు పలువురు రా ష్ట్ర నాయకులకు ఆరోగ్యం విషమించితే రాష్ట్రంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## క్షయవ్యాధిగ్రస్తులకు ఆరు నెలల పౌష్టికాహారం కిట్లు అందజేత



**ఆదోనిటౌన్, జనవరి20, ప్రభాతవార్త;** ఆదోని నియోజకవర్గంలో క్షయవ్యాధిగ్రస్తులకు ఆరు నెలలకు సరిపడే పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఆర్‌టీపీసీఆర్ ల్యాబ్ వద్ద ఆదోని డాక్టర్లు, లయన్స్ క్లబ్ సభ్యుల సౌజన్యంతో క్షయవ్యాధిగ్రస్తులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డా.గోపీనాథ్, రీజియన్ చైర్మన్ ప్రసాదరావు, అధ్యక్షుడు ధర్మారెడ్డి, డాక్టర్ ఉషారావు, టీబీ డాక్టర్ షేకున్‌భాను, డిప్యూటీ సివిల్ సర్జన్ బాలమురళీకృష్ణ మాట్లాడారు. నియోజకవర్గంలో 34 మంది క్షయవ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలిపారు. టీబీ వ్యాధిని నిర్మూలించేందుకు గానూ ఖరీదైన మందులను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అయితే ఆరోగ్యంతో పాటు ధృఢంగా ఉండేందుకు గానూ పౌష్టికాహార కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పౌష్టికాహారంతో పాటు పరిశుభ్రత వాతావరణం పాటిస్తే వ్యాధి తొందరగా నయమవుతుందన్నారు. విరాళాలు, సహాయ, సహకారాలు అందించిన దాతలకు ప్రభుత్వం సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు వన్నపరాజు, టీబీ సూపర్‌వైజర్లు బాబురాజు, మనోరంజనిదేవి, మేరిజ్ఞానేశ్వరి, వీరేష్, సుబ్బమ్మభాయి, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**ఆదోనిటౌన్, జనవరి20, ప్రభాతవార్త;** మహిళలు సామాజికంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబం బాగుపడుతుందని సీనియర్ న్యాయవాదులు ఎల్.కె.సుందర్‌సింగ్ అన్నారు. ఈ మేరకు శనివారం మహిళా వికాస్, ఎస్‌జేపీ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని శుక్రవారపేటలో జరిగిన మహిళా వికాసం మహిళా వికాస్ పిల్లల పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మల్లెల గ్రూప్ ఛైర్మన్ ఆల్‌ఫ్రెడ్‌రాజ్, సెయింట్ ఆంతోనీ వారి పాఠశాల హెచ్‌ఎం ఎల్.కె.చిన్నప్ప, సీనియర్ న్యాయవాదులు ఎల్‌కె.సుందర్‌సింగ్, ఎస్‌జేటీ సిస్టర్లు సిస్టర్ సెల్వరాణి, సిస్టర్ సుజనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు ఎల్.కె.సుందర్‌సింగ్ మాట్లాడుతూ భారతదేశంలో మహిళల కోసం అనేక చట్టాలు ఉన్నాయన్నారు. ఈ చట్టాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనవసరంగా భర్తలపై గృహహింస చట్టాలను ఉపయోగించి ఎవరో చెప్పుడు మాటలు విని కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోరాదన్నారు. అలాగే మల్లెల గ్రూప్ స్వచ్ఛంద సంస్థ అధినేత ఆల్‌ఫ్రెడ్‌రాజ్ మాట్లాడుతూ మహిళలు ప్రతిఒక్కరితో పిల్లలను విద్యపరంగా ప్రోత్సహించడమే గాకుండా ఉత్తమ కుటుంబాలుగా ఆర్థికంగా ఎదగడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గమనించి కుటుంబాలు ఉన్నత స్థితికి రావడానికి ప్రతి మహిళ కారణమన్నారు. అనంతరం హెచ్‌ఎం ఎల్.కె.చిన్నప్ప మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలంటే పిల్లలకు మంచి చదువులు ఇవ్వాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్తమ్మ, సంధ్యారాణి, సంతోష్, వివిధ గ్రామాల నుంచి సుమారుగా 700 మంది మహిళా వికాస సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి చిరునామా వైసీపీ ప్రభుత్వం



**చాగలమర్రి,జనవరి20,ప్రభాతవార్త:** అభివృద్ధికి,సంక్షేమం అందించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చిరునామాగా మారిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలకు ఏ లోటులేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయని మండల అధ్యక్షులు వీరభద్రుడు పేర్కొన్నారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిడివో మహబూబ్ దౌలా ఆధ్వర్యంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఏ ఒక్కరికి అందలేదని అనకుండా ప్రతి ఇంటికి అందించామన్నారు.ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి,రాష్ట్ర జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డిలు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కోసం చాగలమర్రి మండలానికి వెచ్చించడం జరిగిందన్నారు.మండలంలో గ్రామ పంచాయతీల్లో రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,అధికారులు గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రచించి ఆ నివేదికలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.మండలానికి 17 సచివాలయ భవనాలు,7 ఆర్బీకే భవనాలు,5 హెల్త్ క్లినిక్‌లు మంజూరుకాగా వాటిలో 13 సచివాలయాలు,5 ఆర్బీకేలు,4 హెల్త్‌క్లినిక్ భవనాలు పూర్తయ్యాయని ఏఈ కొండారెడ్డి తెలిపారు.అంతేకాకుండా మండలంలో వివిధ ప్రాంతాల్లో రూ.2.60కోట్ల వ్యయంతో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు,డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.10,500 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగిందని ప్రభుత్వ పశుబీమా పథకం ద్వారా పాడి రైతులు ఒక్కొక్క గేదేకు రూ.200లు చెల్లిస్తే ఒకవేళ అవి మరణిస్తే రూ.15వేలు నష్టపరిహారం వస్తుందని ప్రతిఒక్క పాడి రైతు వారి గేదెలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని వెటర్నరీ డాక్టర్ సాయిబాబా తెలిపారు.మండలంలో 1009 పొదుపు లక్ష్మి గ్రూపులు ఉండగా వాటిలో 312 గ్రూప్‌లకు రూ.12.50కోట్ల మేర రుణాలు బ్యాంకుల సహాయంతో మంజూరు చేయించడం జరిగిందని,268 మందికి జగనన్న తోడు,918 మందికి రూ.1.68కోట్ల వైఎస్సార్ ఆసరా లబ్ది,అలాగే స్త్రీ నిధి ద్వారా 109 గ్రూప్‌లకు రూ.1.50కోట్లు అందించడం జరిగిందని వెలుగు ఏపీఎం నాగమ్మ తెలిపారు.హార్టికల్చర్ పంటలను సాగుచేసే రైతులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పలు రకాల పథకాల ద్వారా చేయూతనందిస్తునా న్నయని ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రాంతాల్లో ఆయిల్‌ఫామ్ సాగుకు సాయిల్ పరీక్షలు నిర్వహించి అవి నాటుకునేందుకు అనుకూలంగా ఉందని నివేదికలు కూడా వచ్చాయని జంగారెడ్డిగూడెంకు చెందిన ఆయిల్‌ఫామ్ నవభారత్ లిమిటెడ్ కంపెనీకి విత్తన పంపిణీ చేసి ఆయిల్‌ఫామ్ సేకరణకు కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ అనుమతిచ్చిందని కంపెనీ ప్రతినిధులు లీలాకృష్ణ,సిద్దార్థులు సామవేశంలో తెలిపారు.ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు వారి వారి శాఖల ప్రగతి నివేదికలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు ఆశీర్వదమ్మ,సర్పంచ్‌లు బాలీశ్వరరెడ్డి,ప్రతాప్‌రెడ్డి,లక్ష్మిదేవి,ఈదుల సరోజమ్మ,గోవిందయ్య, వెంకటసుబ్బారెడ్డి,ఎంపిటిసిలు రాజేశ్వరి,శంకరీబాయి,బేబమ్మ,షాహీరా,శంషాద్,వెంకటలక్ష్మి,ఏఈలు కొండారెడ్డి,షాజహాన్,జగ్గయ్య,ఏవో రంగనేతాజీ,ఏపీవో నిర్మల,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల,కార్యదర్శులు దస్తగిరి,వెంకటేశ్వర్లు,స్వప్న,రాజశేఖర్,స్వర్ణకుమార్,హౌసింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్ ఓబులేసు,వివిధశాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**ఆదోనిలీగల్, జనవరి20, ప్రభాతవార్త;** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె ప్రకారంగా వేతనాలు పెంచాలని మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, సీఐటీయూ నాయకులు స్థానిక మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, యూనియన్ నాయకులు సోమన్న, అహ్మద్‌బాషా మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సమ్మె ద్వారా ప్రభుత్వం కొన్ని సమస్యల పరిష్కారానికి ముందుకొచ్చిందన్నారు. త్వరితగతిన ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు.

## గెలుపోటములు సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో ఆడాలి

- నగర పంచాయతీ ఛైర్మన్ సిహెచ్ చలంరెడ్డి



**బేతంచెర్ల,జనవరి20,ప్రభాతవార్త:** క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని నగర పంచాయతీ ఛైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,ఎంపిడివో వెంగన్నలు పిలుపునిచ్చారు.ఆడుదాం ఆంధ్రా క్రీడలు శనివారం తుదిదశకు చేరుకోవడంతో ఫైనల్ క్రీడలను వారు ప్రారంభించారు.ముందుగా క్రికెట్‌ను చలంరెడ్డి,వెంగన్నలు ప్రారంభించారు.అనంతరం ఖోఖో,కబడ్డీ,ఇతర క్రీడలు ప్రారంభించడం జరిగింది.క్రీడాకారులు విజయం కోసం హోరాహోరీగా పోరాడారు.ఈ కార్యక్రమంలో పీఈటీలు,సచివాలయ సిబ్బంది,పలువురు వైసీపీ నాయకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## యువగర్జనకు తరలివెళ్లిన వాల్మీకులు

**పత్తికొండ,జనవరి20,ప్రభాతవార్త:** కర్నూలులో వాల్మీకులు తలపెట్టిన హలో వాల్మీకి చలో కర్నూలు యువగర్జన కార్యక్రమానికి పత్తికొండ పట్టణానికి చెందిన వాల్మీకులు శనివారం భారీగా తరలివెళ్లారు.ఈ మేరకు పట్టణంలో వాల్మీకి నాయకులు రాములవారి ఆలయ మాజీ చైర్మన్ శివశంకర్ నాయుడు,జయరాముడు,మునినాయుడు,మాజీ సర్పంచ్ సోమశేఖర్ ఆధ్వర్యంలో పట్టణంలో బ్యానర్‌తో అంబేద్కర్ సర్కిల్ నుండి పలు వాహనాల్లో కర్నూలుకు బయలుదేరి వెళ్లారు.ముందుగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలనే డిమాండ్‌తో కర్నూలులో చేపట్టిన దీక్షలకు మద్దతుగా తాము తరలివెలుతున్నట్లు వారు పేర్కొన్నారు.రాష్ట్రంలో వాల్మీలకు అనేక రంగాల్లో వెనుకబడి ఉన్నారని దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓబులేసు,నరసింహుడు,రామాంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె ఆగదు..!

**ఆలూరు,జనవరి 20,ప్రభాతవార్త :**



అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మె 40వ రోజుకు చేరుకుంది. రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాలు రాస్తారోకో చేపట్టారు. అందులో భాగంగా ఆలూరులో సిఐటియు,ఏఐటియుసి,ఐద్వా,రైతుసంఘం, అంగన్‌వాడీ సంఘాలు అంబేద్కర్‌సర్కిల్‌లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలను పరిష్కరించమని రోడ్డెక్కి 40రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. సిఎం జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడుగుతున్నామే తప్ప ప్రభుత్వంపై మాకు ఎలాంటి కోపం లేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు,పెన్షన్ 50శాతం ఇవ్వాలని,మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలలో మార్పులు చేయాలని,వర్కర్లకు,హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని,ప్రభుత్వం సరఫరా చేసే వైఎస్సార్ సంపూర్ణ పోషణలో ఉండే వస్తువులు నాణ్యతమైనవి పంపించి లబ్దిదారులకు న్యాయం చేయాలని,వంటగ్యాస్,కూరగాయలు ఇతర అనేక ఖర్చులు తమ జీతం నుండే పెడుతున్నారని తమకు ప్రభుత్వమే వంటగ్యాస్ సరఫరా చేయాలని,ఫేస్ యాప్ రద్దు చేసి అన్ని యాప్‌లను కలిపి ఒకే యాప్‌గా పెట్టాలని,తమకు రావాల్సిన టిఏ,డిఏ బిల్లులు చెల్లించాలని,ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండ ఎస్మా చట్టాన్ని ఉపయోగిస్తూ బెదిరింపులకు పాల్పడితే బెదిరేది లేదన్నారు. అంగన్‌వాడీలను విస్మరిస్తే ప్రభుత్వానికి పుట్టగతులుండవన్నారు. అంగన్‌వాడీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సేవాసప్ప ఉరుసు మహోత్సవం

**తుగ్గలి,జనవరి 20,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలోని కోట చివరన వెలసిన శ్రీ సేవాసప్ప ఉరుసు మహోత్సవం సందర్భంగా గ్రామంలో పెద్దలు, మహిళలు, వృద్దులు,యువకులు, పిల్లలు సాయంత్రం దర్గా వద్దకు వెళ్లి స్వామి వారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉరుసు మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సేవాసప్ప ఉరుసు మహోత్సవం సందర్భంగా ఆయా గ్రామాల నుండి అనేకమంది భక్తులు ఉరుసు మహోత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఉరుసు సందర్భంగా గ్రామంలో మిఠాయి అంగళ్లు,గాజుల షాపులు,ఆటబొమ్మల అంగళ్లు వెలిశాయి. దీంతో ఆ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉరుసు సందర్భంగా దర్గా వద్ద భక్తులకు పెద్దలు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలిసత్తార్,రంజాని,ఇస్మాయిల్‌తో పాటు మరింతమంది పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ ఏర్పాటు

**నంద్యాల క్రైం, జనవరి 20, ప్రభాతవార్తః** మాదిగ అడ్వకేట్ కార్యవర్గ సభ్యుల అడహక్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. సీనియర్ న్యాయవాది అధ్వర్య ంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల బార్ అసోసియేషన్, నంద్యాల ఎంఎఎస్ వారు నిర్వహించు మాదిగ అడ్వకేట్‌ల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసి అందులో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వైస్ ప్రసిడెంట్‌గా వెంకటేశ్వర్లు, సెక్రెటరీ పుల్లన్న,జాయింట్ సెక్రెటరీగా జీవన్‌రాజ్, ట్రెజరర్‌గా సుబ్బలక్ష్మమ్మ, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈకార్య క్రమంలో మాదిగ అడ్వకేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలపై ఆసక్తి పెంపు కోసమే 'ఆడుదాం ఆంధ్ర'..

:-విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మురళీరెడ్డి..



**కోసిగి, జనవరి 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహిస్తూ ఆడదాం ఆంధ్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా దేశంలో మునుపెన్నడూ జరగని క్రీడా ఉత్సవాన్ని నిర్వహించడం జరిగిందని, క్రీడలపై ఆసక్తి పెంపు కోసమే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వైకాపా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి అన్నారు.. శనివారం ఆడుదాం ఆంధ్ర కింద జరిగిన క్రీడలకు సంబందించి గెలుపొందిన విజేతలకు ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో మురళీమోహన్‌రెడ్డి బహుమతులను అందించారు.. ఈ సందర్భంగా ఎంపీపీ లవకుశ ఈరన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెంచడంతో పాటు ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టారని తెలిపారు..ఇందుకు సంబందించి ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు..ఇక మండలంలోని 19 సచివాలయాల నుంచి వచ్చిన జట్ల మధ్య ఈ నెల 10వ తేది నుండి 20వ తేది వరకు మండల స్థాయిలో జరిగిన పోటీలలో గెలుపొందిన జట్లు ఈ నెల 24వ తేది నుండి 28 వరకు నియోజకవర్గ స్థాయిలో ఆడాల్సి ఉందన్నారు.. అనంతరం వాలీబ్ విజేత 4వ సచివాలయ, కోసిగి ఖోఖో విజేత వందగల్లు, కబడ్డీ విజేత 4వ సచివాలయం, షటీల్ బాడ్మింటన్ 5వ సచివాలయ, క్రికెట్ విజేత 1వ సచివాలయంలోని క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేసారు.. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు ఖలీల్ అహ్మద్, రాజారాం, మాజీ జెడ్పిటిసి మంగమ్మ, జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజు, నేలకోసిగి లక్ష్మన్న, బసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి విజేతలకు క్రికెట్ కిట్టు పంపిణీ

**ఆస్పరి,జనవరి 20,ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన ఆస్పరిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు క్రికెట్ కిట్లను ఎంపిడిఓ రాణెమ్మ శనివారం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారి ఆటల పండుగను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. యువత ఆటల్లో రాణించే విధంగా ప్రభుత్వం తరపున ఇలాంటి పోటీల ద్వారా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు. ఆటల వలన శరీర వ్యాయామం కలిగి ఆరోగ్యం మెరుగుపడేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈఓఆర్‌డి సూర్య నరసింహారెడ్డి,పిఈటి ఆనందరాజు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మన్న,విజయ్ కుమార్,అక్బర్,వీరేష్, మంజునాథ్,సంజన మహేష్,ప్రకాష్,క్రీడాకారులు,అధికారులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ

**ఆస్పరి,జనవరి 20,ప్రభాతవార్త :** అయోధ్య శ్రీరాముని అక్షింతలు,కరపత్రాలను మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటికి పంపిణీ చేసినట్లు ఓబిసి మోర్చ ప్రోగ్రాం కన్వినర్ గోవిందురాజులు స్వామి,జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణలు తెలిపారు. శనివారం మండల పరిధిలోని యాటకల్లు,బిణిగేరి,హాలిగేర తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి శ్రీరాముడి అక్షింతలు,ఫోటోను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన జరిగే సమయంలో ప్రతి ఇంటిలో పూజలు నిర్వహించుకుని అక్షింతలు చల్లుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగేష్‌నాయుడు, రామదాసు,కరుణాకర్, బాలాజీస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఆస్పరి,జనవరి 20,ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డిపిపి శ్వేత, మెంటర్ మహేష్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో రైతు పులి శేఖర్ పొలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా 30రకాల విత్తనాలను సాగుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక రకాల విత్తనాలు వేయడం ద్వారా భూమిలో పోషకాలు దొరుకుతాయన్నారు. సూక్ష్మజీవులు అవృద్ధి చెందుతాయన్నారు. ఈ విధంగా చేయడం ద్వారా రైతుకు పెట్టుబడి తగ్గుతుందన్నారు. భూమి కూడా గుల్లగా మారుతుందన్నారు. తక్కువ వర్షం వచ్చినా కొన్నిరోజులు తట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రంగన్న,మల్లికార్జున తదితరులున్నారు.

## అంగన్‌వాడీలకు టిడిపి నాయకులు మద్దుతు

**బండిఆత్మకూరు, జనవరి 20, ప్రభాతవార్తః** గత 40రోజులుగా అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని మండలంలోని తహాశీల్దార్ కారా ్యలయం ఎదుట సమ్మెచేపట్టారు. ఈసమ్మెకు మండల టిడిపి నాయకులు లాయర్ కృష్ణారెడ్డి, జాకీర్‌ఖాన్‌లు డప్పుకళాకారుల సంఘం నాయకులు వేమన, ప్రజాసంఘా నాయకులు సుబ్బరాయుడు, డేవిడ్, జేమ్స్ మద్దతు తెలిపారు.ఈసందర్భంగా టిడిపి నాయకులు లాయర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిస్కరించకుండా వేదించడం సరికాదన్నారు. అంగన్‌వాడీ వర్కర్లను ప్రభుత్వ వర్కర్లగా కాకుండా పిల్లలను సంరక్షించే తల్లులుగా చూడాలని తమ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం నేరవేర్చాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు రత్నమయ్య, డేవిడ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, అనందమ్మ, శ్యామలమ్మ, వెంకటరమణమ్మ, వసంత, రాణి, రుక్సానా, ముబినా, రేష్మా బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాముని విగ్రహం ఆవిష్కరణకు సర్వంసిద్ధం

**- ఏర్పాట్లు పరిశీలించిన పీఠాధిపతి**



**మంత్రాలయం,జనవరి 20,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం ఎదురుగా ఉన్న స్థలంలో శ్రీ అభయరాముని విగ్రహ ఆవిష్కరణకు సర్వం సిద్ధమయ్యింది.శ్రీమఠం అధికారుల ఆధ్వర్యంలో అన్నిరకాల ఏర్పాట్లు పూర్తయ్యాయి.రేపు అనగా 22వ తారీఖున ఈ విగ్రహాన్ని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేస్తారు.సుమారు 36 అడుగుల ఎత్తువున్న శ్రీ రాముని విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.ఈ సందర్భంగా పీఠాధిపతి ప్రత్యేక పూజలు చేశారు.సోమవారం మంత్రాలయంలో శోభాయమానంగా శోభాయాత్ర చేసి ఈవిగ్రహాన్ని ఆవిష్కరణ చేస్తారు.ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్‌జోషి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి పాల్గొన్నారు.

## ట్రెజరీ స్టాంగ్‌రూంలో నిరుపయోగంగా ఉన్న చెక్‌బుక్‌లను పంచనామా

**-జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్యా**



**కర్నూలు న్యూసిటి, జనవరి 20,ప్రభాతవార్త :** కలెక్టరేట్ జిల్లా ఖజానా స్ట్రాంగ్‌రూంలో నిరుపయోగంగా ఉన్న చెక్‌బుక్‌లకు జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్యా పంచనామా శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా జేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు జీఓఎంఎస్ నం.135 ప్రకారం జిల్లా స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించుకొని నిరుపయోగంగా ఉన్న చెక్‌బుక్‌లను పంచనామా చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లా ట్రెజరీలతో ఉన్న 2071 చెక్‌బుక్‌లను తెప్పించిన కలెక్టరేట్ పక్కన ఉన్నషటిల్‌కోర్టులో ఒక్కొక్కచెక్‌బుక్‌ను పరిశీలించి పంచనామా చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిఆర్వో మధుసూదన్‌రావు, ఖజానాశాఖ డిడి రామచంద్రారావు, జిల్లా అగ్నిమాపక అధికారి వెంకటరాయుడు, ఎటిఓలు జయలక్ష్మీ, సుబ్బరాయుడు, స్ట్రాంగ్‌రూం ఎస్టీఓ కరుణాకర్, సునీల్, ట్రెజరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం



**ఆదోని రూరల్,జనవరి 20,ప్రభాతవార్త :** కర్ణాటక మద్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపినట్లు సిఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు డిఎస్పీ శివ నారాయణ స్వామి ఆధ్వర్యంలో సిఐ నిరంజన్‌రెడ్డి ఇస్వి ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బందితో కలిసి కర్ణాటక మద్యం పట్టుకున్నారు. ఈ సందర్భంగా సిఐ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక మద్యం అక్రమ రవాణాను అరికట్టు నిమిత్తం ఆదోని-శిరుగుప్ప ప్రధాన రోడ్డులో మదిరె క్రాస్ వద్ద ఆదోని పట్టణం బోయగేరికి చెందిన బోయ రామయ్య,అరుణ్‌జ్యోతినగర్‌కు చెందిన బండారి చిన్నలు కర్ణాటక మద్యం సంచులలో పెట్టుకుని వస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. 90ఎంఎల్ ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ ఒక బాక్సులో 96టెట్రా ప్యాకెట్లు ఉన్న 22బాక్సులను,మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని వారిని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. కోర్టు రిమాండ్‌కు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

## పార్టీ బలోపేతానికి కమిటిలు చాలా ముఖ్యం - బైరెడ్డి శబరి



**నంద్యాల,జనవరి 20,ప్రభాతవార్తప్రతినిధి :** బిజెపి పార్టీ బలోపేతానికి కమిటిలు చాలా ముఖ్యమని జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి అన్నారు. శనివారము నంద్యాల పట్టణంవలోని అసెంబ్లీ ఇంచార్జి డాక్టరుఅబిరుచి మదు అద్వర్యంలో జిల్లా కమిటిలను నియమించారు. వాటి జాబితాను అమె అవిస్కరించారు. ఈసందర్బముగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి పట్టణ కమిటిని రూపొందించామని చెప్పారు. ఇవి పార్టి ప్రతిష్టకు ఎంతో ఉపయోగ పడతుందని చెప్పారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే బూత్ కమిటీలను ఏర్పాటు చేసిన విషయాన్ని అమె తెలిపారు. పట్టణ కమిటిలోయ ఉపేంద్రనాదరెడ్డి ,కృష్ణమూర్తి ,సాయితో పాటు 20మంది ని కమిటిలోకి తీసుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో నంద్యాల బిజెపి అద్యక్షులు కసెట్టి చంద్రశేఖరు మాజీ కౌన్సలరు మేడా మురళీదరు ,స్వాతి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.,

## సింధూరంతో శ్రీరాముని చిత్రం ..

**నందికొట్కూరు, జనవరి 20, ప్రభాతవార్త :**



అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా నందికొట్కూరుకు చెందిన ప్రముఖ చిత్రకారుడు దేశెట్టి శ్రీనివాసులు సింధూరంతో శ్రీరాముని చిత్రం వేశారు. 11 రోజులుగా శ్రీరాముని దీక్షలో ఉండి శ్రీరాముని నామస్మరణ చేస్తూ ఈ చిత్రం సింధూరంతో వేసినట్లు శనివారం చిత్రకారుడు శ్రీనివాసులు తెలిపారు. అయోధ్య రాముని విగ్రహ ప్రతిష్ఠకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

# ఆడపిల్లను రక్షించండి...ఆడపిల్లను చదివించండి

**- జిల్లా కలెక్టరు జి.సృజన జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు**



**కర్నూలు న్యూసిటి, జనవరి 20, ప్రభాతవార్తః** ఆడపిల్లను రక్షించండి...ఆడపిల్లను చదివించండని జిల్లా కలెక్టరు డా.జి.సృజన పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టరు ఛాంబర్‌లో జాతీయ బాలికవారోత్సవాలలో భాగంగా ఆడపిల్లలను రక్షించండి ఆడపిల్లలను చదివించండి స్టిక్కర్లను, ప్రతిజ్ఞ కరపత్రాలను జిల్లా కలెక్టరు అవిష్కరించారు. అనంతరం సంతకాల సేకరణ పోస్టర్‌పై సంతకం చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అదేశాల మేరకు జాతీయ బాలిక వారోత్సవాలను జనవరి 19 నుంచి 24వ తేది వరకు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమం ద్వారా ఆడపిల్లలను రక్షించుకోవడం, చదివించడంపై దృష్టిపెట్టాలన్నారు. సంబంధిత లైన్ డిపార్టుమెంటు కూడ ఇందుకోసం చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యం గా గ్రామాల్లో తల్లిదండ్రులు ఆడపిల్లలపై వివక్షచూపకుండా వారికి కూడ మంచి విద్యను అందించి వారి అభ్యున్నతికి తోడ్పాడాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా బ్రూణహత్యలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని సంబంధిత విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించి ఆడపిల్లలను రక్షించాలని, ఆడపిల్లలను చదివిచాలని జిల్లా కలెక్టరు పేర్కొన్నాన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మీ, డిసిపిఓ శారదా, శ్రీలక్ష్మీ, కో-ఆర్డినేటర్ సుంకన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### నవనందుల కోటలో.. కులాల చుట్టు తిరుగుతున్న

# రాజకీయాస్త్రాలు

సమీస్తున్న 2024 కురుక్షేత్రము

కులాల బలాబలాలపై నేటికి చర్చ?

అదికార, ప్రతిపక్ష పార్టిల తీరు

కులం కార్డులో టికెట్టు

కేటాయింపులటా?

మొన్న ముస్లీంల చుట్టు-నేడు

బిలిజ సామాజాకిము చుట్టుటా?

ఏమిటి వింత రాజకీయాలు

**నంద్యాల, జనవరి 20,ప్రభాతవార్తప్రతినిది :** రాజకీయాలు రాను రాను పూర్తిగా దిగజారీ పోయాయనడములో ఏమాత్రము సందేహము లేదు. డబ్బు, పలుకుడి గుండాగిరి, హత్యలు, రౌడీ షీట్‌లతో పాటు ఎవరికి కులంలో ఓట్లు అదికము, ఎవరు ఎక్కువ డబ్బులు పంచుతారు ఎవరు పార్టికి అదిక మొత్తంలో డిపాజిట్టు చేస్తారు అనే విషయాలపై అన్ని రాజకీయా పార్టి తమ దృష్టి పెట్టాయి గాని ఏ ఒక్క పార్టి ప్రజలకు సేవ చేసేవాడు ఎవరు అనే కోణము ఏదీ అలోచించడము లేదు. అ నియోజక వర్గంలో ఏ కులానికి ఎక్కువశాతము ఓట్లు ఉన్నాయి. అనే రీతిలో ముందుకు సాగుతున్నాయి.అలాంటిదే నవనందుల కోటలో రాజకీయాస్త్రాలు కూలాల కోసం వారికి ఓట్ల కోసం ఎదురు చేస్తు కులాల చుట్టు తిరుగుతున్నాయి. అదికార,పార్టి, ప్రతిపక్ష పార్టి ఇతరజాతీయ పార్టిలు సైతము కులాల కోసం ప్రాకులాడుతున్నాయి. గతంలో 5సంవత్సరాలు తాను ఎ ంపిక చేసిన అభ్యర్థి గెలిచాడు కదా అతని వల్ల ప్రజలకు మేలు చేశాము కదా తిరిగి అతననే అభ్యర్థిగా ఎందుకు నిలబెట్ట కూడదు అనే పదాన్ని అదాకార పార్టి పూర్తిగా విస్మరించిందనే వాదనలు ఉన్నాయి. అంటే మీరు గతంలో ఎంపిక చేసి విజయం సాదించిన అభ్యర్థి ఏమి చెయ్యక పోతే ఇప్పుడు మీరు కులాల కుమ్ములాట కోసం ఎంచుకుం టున్న అభ్యర్థి ఏమి చేస్తాడనే బిన్న వాదనలు లేక పోలేదు. అంటే మీమీద మీకు నమ్మకములేదనే కదా మీరు ఏమీ చెయ్యలేదనే కదా దాని అర్థము అని రాజకీయ మేదావులు ప్రశ్నిస్తున్నారు. అలాంటిదే నంద్యాల జిల్లాలో అభ్యర్థులు అన్వేషణ కొనసాగుతునే ఉంది. ముఖ్యంగా నంద్యాల్లో ముస్లీం సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అదికము ఉన్నారని ముందుగా ప్రదాన ప్రతిపక్షం పార్టి గత మాజీని కాదని ముస్లీం సామాజిక వర్గానికి చెందిన యన్‌యండి ఫరూక్‌కు ఇంచార్జిగా ఎంపిక చేసింది. అయితే గతంలో ఉన్న భూమా ఓటమి చెందాడు కాబట్టి ముస్లీం అభ్యర్థిని ఎంపిక చేశారు అయితే అదికార వైసిపి అభ్యర్థి శిల్పా రవి 2019లో బారీ విజయం సాదించారు ప్రజలో ఒల మంచి పేరు సంపాదించాడు, అందరికతో మమేకమౌ తున్నాడు అలాంటి వ్యక్తిని కూడా మార్చాలని ముస్లీంలకు గాని బలిజలకు గాని టికెట్టు ఇస్తే ఎలా ఉ ంటుందని అదిస్టానము అలోచించడ ము ఏమిటనే వాదనలు ఉన్నాయి. అలాగే గత ఉప ఎన్నికలో తండ్రి ఓటమి చెందాడు. 2019లో కుమారుడు విజయం సాదించాడు మరి ఇప్పుడే అదే పార్టి తండ్రి వైపు చూస్తుం దనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.దీనికి తోడు ఇటీవల ఒక ముస్లీం నాయకుడిని తెర మీదకు తెచ్చారు. అలాగే మరో వ్యక్తి నేను లోకల్ అంటు ముందుకు వచ్చి ఏకంగా ముఖ్యమంత్రి చేస్తున్న సంక్రాంతి సంబరాల్లో పాల్గొని తనకు టికెట్టు ఇవ్వాలని కోరితే భుజము తట్టముతో అసలు నంద్యాలలో ఏమి జరుగుతుంది.అలాగే పార్లమెంటుకుకూడా ప్రస్తుతము ఉన్న సిట్టింగును కాదని ఏకంగా నాన్‌లెకల్ వ్యక్తినిఇక్కడకు తేవడానికి పూనుకోవడము ఏమిటనే వాదనలు ఉన్నాయి.కేవలము ముస్లీం సామాజిక వర్గం ఓట్లు అదికంగా ఉంటే చాలు అ అభ్యర్థిని డిల్లీ నుండి కూడా తీసుకురావడానికి అదిష్టానము ముందుకు సాగు తుందనే వాదనలు ఉన్నాయి. ఎవరు అలీ, ఎవరు ఖాదరుబాష, ఎవరు అంజాద్ భాష,ఇలా పార్లమెంటుకు కూడా ముస్లీం అభ్యర్థి అన్వేషణలో రాకీయపార్టి చూస్తున్నా యి.అందకే నవనందుల కోట ఏమి జరుగుతుంది.

## అంగన్‌వాడీలకు ఉద్వాసన తప్పదా..?

:-అంగన్‌వాడీల సమ్మెపై ప్రభుత్వపు కుట్ర..

:-ఎస్మా హెచ్చరికను తేలిగ్గా తీసుకోవడంపై ప్రభ్వుతం సీరియస్..

:-నిరవధిక సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలపై చర్యలకు రంగం సిద్ధం..

:-విధుల్లో చేరాలని బలవంతపు బెదిరింపులు..

**కోసిగి, జనవరి 20, ప్రభాతవార్త :** గత నెలన్నర రోజులుగా పలు డిమాండ్లతో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు వెంటనే విదుల్లో చేరడం అనివార్యమా అంటే అవుననే చెప్పాలి..న్యాయమైన సమస్యలను పరిష్కారించాలని కోరుతూ చేస్తున్న అంగన్‌వాడీల దీక్షలను భగ్నం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని సిఐటియు నాయకులు విమర్శిస్తున్నారు.. గత పది రోజుల క్రితం ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తున్నట్లు హెచ్చరించినా పట్టించుకోని వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో విదులు నిర్వర్తిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలను తొలగించేందుకు ప్రభుత్వం రంగం సిద్దం చేసింది.. దీంతో బలవంతంగా సమ్మెను విరమించేలా ప్రయత్నాలు చేసినప్పటికి దీక్షను కొనసాగిస్తామని అంగన్‌వాడీలు, యూనియన్ నాయకులు తేల్చి చెపుతున్నారు..11 డిమాండ్లలో ఒకటి మినహా అన్నింటి పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన నేపథ్యంలో వెంటనే సమ్మె విరమించి విధుల్లో చేరాల్సిందిగా మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన విజ్ఞప్తిని సైతం నిరసనకారులు విస్మరించిన క్రమం విధితమే.. మరోవైపు ప్రభుత్వం పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ చివరికి ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తున్నట్లు హెచ్చరించినా నిరవధిక సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు తగ్గేదే..లే.. అన్న చందంగా ముందుకేగుతున్న వైనం తెలిసిందే.. అయితే ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించిన ప్రభుత్వం మొండికేసిన వారిని విధుల్లో నుంచి తొలగించేందుకు రంగం సిద్దం చేస్తున్నట్లు పరిస్థితులు చాటిచెబుతున్నాయి.. ఉద్వాసన నోటీసులు అంగన్‌వాడీ ఉద్యోగుల ఇళ్లకు అంటిచాల్సిందిగా ఐసిడిఎస్ ఉన్నతాధికారులను ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది.. వాస్తవానికి ఎస్మా చట్టాన్ని ప్రయోగించనున్నట్లు ప్రభుత్వం చేసిన హెచ్చరికతో జిల్లాలో వర్కర్లు ఆయాలు కలిపి సుమారు 500 మంది ఇప్పటికే విధుల్లో చేరారు.. శనివారం ఇంకా పలువురు విధుల్లో చేరిపోతున్నట్లు ఐసిడిఎస్ ఉన్నతాధికారులకు సమాచారం అందిందని తెలుస్తోంది.. అలా కాదని నిరవధిక సమ్మెను కొనసాగించాలన్న నిర్ణయానికే కట్టుబడి ఉన్న వారిని మాత్రం విధుల్లో నుంచి తొలగించేందుకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.. పలువురు విధుల్లో చేరనున్నట్లు కూడా సమాచారం ఉండడంతో కాస్త వేచి చూసే ధోరణిని అవలంబించాల్సి రావడం అధికార యంత్రాంగానికి అనివార్యమైంది.. ఏది ఏమైనప్పటికీ, సోమవారం నాటికి ప్రభుత్వ ఆదేశాలు శతశాతం అమల్లోకి వస్తాయని సంబందింత అధికారుల మాటల్లో వ్యక్తమవుతోంది.. ఇన్ని నాళ్ల చేసిన సమ్మెకు ఫలితం ఉంటుందా లేక ఉద్వాసన ఉంటుందా అని అంగన్‌వాడీల పరిస్థితిని పలువురు అర్థం చేసుకుంటున్నారు..ఈ సమస్య మరి ఏమి కానుందో వేచి చూడాల్సిందే..

## సెక్యూరిటి మరియు శానిటేషన్ సిబ్బందిపై అగ్రహించిన ఆసుపత్రి అధికారి



**కర్నూలు అర్బన్, జనవరి 20, ప్రభాతవార్తః** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సెక్యూరిటి,శానిటేషన్, సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెండెంట్ డా.వి వెంకటరంగారెడ్డి తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలోని సెక్యూరిటి సిబ్బందిపై చాల కంప్లైంట్స్ వస్తున్నాయి ఇలాంటి వాటిని పునరా వృతమైతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెంషేట్లకు సహాయకులుగా కొంత మంది సెక్యూరిటి, శానిటేషన్ సిబ్బందికి డ్యూటిరోస్టర్ వేయనున్నట్లు తెలిపారు. శానిటేషన్ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలని లేనియెడల వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలోని సెక్యూరిటి మరియు శానిటేషన్‌సిబ్బంది ఉడాల్సిన సంఖ్యలో సిబ్బంది అందుబాటులో ఉండాలి లేనియెడల వారిపై చర్యలు తీసుకుంటా మన్నారు. ఆసుపత్రిలోని సెక్యూరిటి శానిటేషన్ ఏజెన్సీలను సక్రమంగా విధులు నిర్వహించాలని లేని యెడల వారి ఏజెన్సీలను బ్లాక్‌లిస్టులో పెట్టనున్నట్లు హెచ్చరించారు. అటెండెన్స్ సక్రమంగా ఉండాలన్నారు. ఏవరైనా విధులకు సరిగ్గా పనిచేయని యెడల సిబ్బందికి మెమోలు జారీచేయాలని సంబంధిత అధికారులకు అదేశాలు జారీచేశారు. ఈకార్యక్రమానికి ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనలిని, ఆర్ఎంఓ డా.వెంకటరమణ, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాలనగాంజన్, డా.కిరణ్‌కుమార్, డా.సునీల్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవులమంతా కలిసి టీజీ భరత్‌ను గెలిపించుకుంటాం



**కర్నూలు న్యూసిటి, జనవరి 20, ప్రభాతవార్తః** రానున్న ఎన్నికల్లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్తున్నట్లు టిడిపి పార్టీ వీరశైవ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ శివరాజ్‌పేర్కొన్నారు. ఆశోక్‌నగర్, పాత కొట్టాలు, సీతారాంనగర్, రామలింగేశ్వర్‌నగర్‌లో వీరు బిసి భరోసా కార్యక్రమం నిర్వహించారు. వీరశైవుల ఇళ్లకు వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించినట్లు శివరాజ్ తెలిపారు. వీరశైవులంతా కలిసి టీజీ భరత్‌ను ఎమ్మెల్యేగా చేసుకుంటామని తెలిపారు. నిస్వార్థసేవ చేస్తున్న టీజీ భరత్ నాయకత్వం ఉంటేనే కర్నూలు ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈవిషయాలన్నింటిని వీరశైవులకు వివరిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో వీరశైవ ఐక్యవేదిక అధ్యక్షుడు మల్లిఖార్జునప్ప, నేతలు చంద్రశేఖరప్ప, విజయ్, శంకరయ్య, వెంకటేశ్వర్లు, ఈశ్వరప్ప, శివ, మహేష్, చంద్రశేఖరయ్య, రాజశేఖర్, ఆదిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉసేని కుటుంబానికి అండగా ఉంటాం

**- మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్,జనవరి20,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేటకు చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త,బీసీ కుటుంబీ వీరాభిమాని దూదేకుల ఉసేని(ట్రాక్టర్ ఉసేని) కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఉసేని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.ఇందులో భాగంగానే గత నాలుగు రోజుల క్రితం ఉసేని గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బీసీ రాజారెడ్డి శనివారం కొండపేటలోని ఉసేని నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఉసేని మృతి చెందిన రోజున తాను పట్టణంలో అందుబాటులో లేకపోవడంతో రాలేకపోయానని మరణవార్త తనను కలచివేసిందన్నారు.అదే విధంగా ఇరవై ఐదు సంవత్సరాల నుండి ఉసేని కుటుంబంతో తనకు ఆత్మీయ సంబంధాలు ఉన్నాయని గుర్తు చేసుకున్నారు.కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని వారికి తెలియజేశారు.బీసీ రాజారెడ్డి వెంట నుసి విష్ణువర్ధన్‌రెడ్డి,గోపాల్ తదితరులు ఉన్నారు.

**దూదేకుల చిన్న ఉసేనిని పరామర్శించిన బీసీ రాజారెడ్డి :** బనగానపల్లె పట్టణంలోని కొండపేటకు చెందిన దూదేకుల చిన్న ఉసేనిని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శనివారం పరామర్శించారు.చిన్న ఉసేని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండడంతో ఆయన నివాసానికి వెళ్లి క్షేమ సమాచారంతోపాటు ఆరోగ్య విషయాన్ని బీసీ రాజారెడ్డి అడిగి తెలుసుకున్నారు.

## ఎన్నికల సమయంలో నేర చరిత్ర ఉన్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా



**ఆత్మకూరు జనవరి20,ప్రభాతవార్త:** ఎన్నికల సమయం అసన్నం అవుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో పోలీసు స్టేషన్‌లలో నేరచరిత్ర ఉన్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు. పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ముందస్తుగానే ఘర్షణ వాతవరణం నెలకొన్న గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. మరోనెలలో జరగబోయో ఎన్నికలకు డివిజన్‌లో పోలీసు సిబ్బంది సిద్దంగా ఉందని వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో శాంతి భద్రతాలకు విఘాతం కలిగించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు. దీంతో పాటు అక్రమ నాటుసారా విక్రయాలు, బెల్లుషాప్‌లు, గంజాయి ఇతర అక్రమ వ్యాపారాలు కొనసాగించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇది వరకే నేరచరిత్ర ఉన్న కొందరిపై నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు పిడియాక్టు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

**పట్టణంలో ట్రాఫిక్ జామ్ అంతరాయం లేకుండా చర్యలు...** పట్టణ ప్రజలకు ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహానాలతో ఇబ్బందులు పడకుండా ప్రముఖ వ్యాపార ప్రదేశాలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ జామ్‌పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డిఎస్పీ వెల్లడించారు. రోడ్డుకు ఇరువైపుల ట్రాఫిక్ నిబందనలు పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. పట్టణంలో ట్రాఫిక్ జామ్ ఉండే ప్రదేశాలు కప్పలకుంట, శ్రీరామ్‌నగర్, గౌడ్ సెంటర్, పాతబస్టాండ్, నంద్యాల టర్నింగ్ పలు ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకోపోతున్నామని హెచ్చరించారు.

## సింహాచలం ఆలయంలో ఎంఎల్ఏ శ్రీదేవి పూజలు

**స్వరూపానందస్వామి ఆశీస్సులు కోరిన కంగాటి**



**వెల్దుర్తి, జనవరి 20, ప్రభాతవార్త :** విశాఖపటన్నంలోని శ్రీ సింహాచలం అప్పన్నస్వామిని పత్తికొండ ఎంఎల్ఏ కంగాటి శ్రీదేవి కుటుంబసమేతంగా శనివారం దర్శించుకుని విశేషపూజలను నిర్వహించినట్లు వెల్దుర్తిలోని పాత్రికేయులకు సమాచారాన్ని అందించారు. అప్పన్నస్వామిని దర్శించుకున్న అనంతరం విశాఖలోని పెందుర్తి నియోజకవర్గం చిన్నముసిడివాడలోని శారద పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందస్వామి వారిని ఎంఎల్ఏ శ్రీదేవితోపాటు తనయుడు వైకాపా యూత్ లీడర్ రామ్మోహన్‌రెడ్డి వారి కుటుంబసభ్యులు దర్శించుకుని వారి ఆశీస్సులను తీసుకున్నారు. కార్య క్రమంలో ఎంఎల్ఏ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ మద్దిలేటిస్వామి ఆలయానికి రూ.4.26లక్షల ఆదాయం



**బేతంచెర్ల,జనవరి20,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం రూ.4,26,681ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,ఛైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా దర్శనం టిక్కెట్లు,లడ్డూ ప్రసాదాల విక్రయాలతోపాటు లీజులు,ఇతర విరాళాల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు.ఇందులో కర్నూలు పట్టణానికి చెందిన అలవల బాలయ్య,లక్ష్మిదేవమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు మురళీమోహన్ ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ.1,00,101లు విరాళంగా అందజేసినట్లు తెలిపారు.దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి శేషవస్త్రాలను అందజేయడం జరిగింది.

## స్కూటర్ బోల్తా...వ్యక్తి మృతి



**మాధవరం(మంత్రాలయం),జనవరి 20,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో స్కూటర్ బోల్తాపడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు తెలిపిన వివరాల మేరకు మాధవరం గ్రామానికి చెందిన బోయ ఈశ్వర్(30) అనేవ్యక్తి స్కూటర్‌పై తుంగభద్ర గ్రామంనుండి వస్తూ అదుపుతప్పి బోల్తా పడ్డాడు.ఈ సంఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు.సమాచారం తెలుసుకున్న ఎస్ఐ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.మృతి చెందిన ఈశ్వర్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతిచెందిన ఈశ్వర్‌కు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## నాటుసారా తయారీ విక్రయాలపై పోలీసుల ముమ్మర తనిఖీలు





**నంద్యాల క్రైం, జనవరి 20, ప్రభాతవార్తః** నాటుసారా, మద్యం బాటిళ్లు, పేకాట స్థావరాలపై జిల్లా ఎస్పీ అదేశాల మేరకు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. గత నాలుగు రోజుల నుండి జిల్లావ్యాప్తంగా గాలింపుచర్యలు చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో చెక్‌పోస్టుల ఏర్పాటుతో పాటు సెబ్ అధికారులు నాటుసారా స్థావరాలపై తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి నాటుసారా తయారీ, అక్రమరవాణా తనిఖీలు నిర్వహించి సెబ్ అధికారులు 12 కేసులు నమోదు 12 మంది ముద్దాయిలను అరెస్టుచేసి 91 లీటర్ల నాటుసారా,600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారన్నారు. డిపిఎల్ కేసులు 7, 104 మద్యం బాటిళ్ళతోపాటు తెలంగాణ చెందిన మద్యం బాటిళ్లు కలిపి 141 మద్యం బాటిళ్లుస్వాధీనం చేసుకుని కేసులు నమోదుచేయడం జరిగిందన్నారు. శిరివెళ్ళ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా పిడిఎస్ రైస్‌ను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టుచేసి 160 బ్యాగ్‌లు, ఐషర్ వాహనాన్ని సీజ్‌చేయడం జరిగిందన్నారు. మహానంది పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట అడుతున్నారన్న సమాచారం మేరకు స్థావరాలపై దాడులు నిర్వహించారు. రెడ్‌హ్యాండెడ్‌గా 9 మందిని అరెస్టుచేసి రూ.25 వేలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 11 కేసులు నమోదుచేసి 11 వాహనాలు సీజ్‌తో పాటు 7 బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తుండగా వారిపై కేసులు నమోదుచేయడం జరిగిందన్నారు. అంతేకాక 52 బైండోవర్ కేసులు నమోదుచేయడం, అధికారుల వద్ద హాజరుపరచడం జరిగిందన్నారు. చట్టాన్ని చట్టపరిధిలోని ఉన్న కేసులను నమోదుచేయడం జరుగుతుందన్నారు. ఏవరైనా నాటుసారా, అక్రమ రవాణకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలి



**బూదూరు(మంత్రాలయం),జనవరి 20,ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలోని ప్రజల ందరూ సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని సిఐ ఎరిషావలి అన్నారు.శనివారం మండల నరిధిలోని బూదూరు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం నేరమన్నారు.ప్రయాణికులు రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో రోడ్డుభద్రత నియమాలను తప్పకుండా పాటించాలన్నారు.రైతులు పొలాల సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు.దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఉండాలన్నారు.ఎన్నికలు సమీపిస్తుండడంతో అనవసర విషయాల జోలికి వెళ్ళకుండా ఉండాలన్నారు.కాబట్టి గ్రామ ప్రజలందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వేణుగోపాల్‌రాజు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.